సంక్షేమ పాలనకే ఓటేయండి

- గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకుల విస్తృత ప్రచారం
- నవరత్నాలపై కరపత్రాల పంపిణీ
- ఘన స్వాగతం పలికిన ప్రజలు

మొగల్తూరు: ప్రజలకు సంక్షేమ పాలనను అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలంతా మద్దతు పలికి ఆశీర్వదించాలని నరసాపురం అసెంబ్లీ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజు తనయుడు శ్రీకృష్ణంరాజు ఓటర్లను కోరారు. ప్రజాశ్వీరాద ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మండలంలోని కొత్తోటలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి అమూల్యమైన రెండు ఓట్లను అసెంబ్లీ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజుకు, ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాలకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సర్పంచ్ పడవల పడవల సత్యనారాయన, వైస్ ఎంపీపీ కైలా సుబ్బారావు, ఎంపీటీసీ సభ్యులు లింగం ఏసుబాబు, జెడ్పీటీసీ సభ్యులు తిరుమాని బాపూజి, నాయకులు కర్రి ఏసుబాబు, రేవు నారాయణమూర్తి, గుబ్బల ఏడుకొండలు, తిరుమాని రామరాజు, సరిపల్లి సుబ్బరాజు, అల్లూరి రంగరాజు, తోటకూర శివాజి రాజు, బుడితి సుమన్, కోడెల్లి వెంకట్రావు, వేగి బాబి, బాలం ప్రభాకర్, పడవల సత్యనారాయణ, బర్రి ముత్యాలరాజు, పోతుల రమేష్, చినిమల్లి చందు, రేవు రాంబాబు, బర్రి సామోరు, కొల్లాటి రాంప్రసాద్ పాల్గొన్నారు.

ఏనుగువానిలంకలో వైఎస్సార్ సీపీలో చేరికలు


యలమంచిలి : కాజ తూర్పులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)

యలమంచిలి: ఏనుగువానిలంక గ్రామంలో తెలుగుదేశం, జనసేన పార్టీలకు చెందిన నాయకులు శుక్రవారం వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) భార్య మంగతాయారు, కుమారుడు సాయి బాలాజీ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. వారందరికీ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ వైఎస్సార్ సీపీ జెండాలు కప్పి పార్టీలోనికి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా తాతాజీ మాట్లాడుతూ అన్ని వర్గాలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. పార్టీలో చేరిన వారిలో నేదునూరి నాగేశ్వరరావు, నేదునూరి లక్ష్మి, లోకం వెంకట్రావు, లోకం మంగతాయారు, అమ్మిశెట్టి రాజు, దూది శ్రీను, దూది మారేష్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పొత్తూరి బుచ్చిరాజు, ఎంపీటీసీ సభ్యురాలు వినుకొండ ధనలక్ష్మి మాజీ సర్పంచ్ వినుకొండ రవికుమార్ పార్టీ గ్రామ కమిటి అధ్యక్షులు మల్లుల ఏడుకొండలు, ఉల్లంపర్తి జాన్ నాయకులు మేళం రామాంజనేయులు, దిడ్ల విజయ్‌కుమార్, బళ్ల నాగేశ్వరరావు, కాకుమళ్ల ఆంజనేయులు, పాలపర్తి మేరీ పుష్ప, పాలపర్తి సందీప్ పాల్గొన్నారు.


యలమంచిలి: ఏనుగువానిలంకలో వైఎస్సార్ సీపీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న యడ్ల తాతాజీ

అభివృద్ధి, సంక్షేమం జగనన్నతోనే సాధ్యం

పాలకొల్లుసెంట్రల్: అభివృద్ధి, సంక్షేమం ముఖ్యమంత్రి జగనన్నతోనే సాధ్యమని పాలకొల్లు అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్ పార్టీ అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. శుక్రవారం పాలకొల్లులోని 6వ వార్డులో ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. వార్డు ప్రచారం ప్రారంభించే లోపు ఎంపీ పి.మిధున్‌రెడ్డి భీమవరం రావడంతో గోపి హుటాహుటిన అక్కడకు వెళ్లారు. గోపి భార్య మంగతాయారు, కుమారుడు సాయి బాలాజీ, సోదరి కడలి పుష్పవల్లి ప్రచారం కొనసాగించి గోపిని ఎమ్మెల్యేగా, ఎంపీగా గూడూరి ఉమాభాలను గెలిపించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే బంగారు ఉషారాణిని కలిసి ఓటు అభ్యర్థించారు. మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని జగనే ముఖ్యమంత్రి అవుతారని ఉషారాణి అన్నారు. వైఎస్సార్ పార్టీ సీనియర్ నాయకులు గుణ్ణం నాగబాబు, యడ్ల తాతాజీ, చందక సత్తిబాబు, విన్‌స్టన్‌బాబు, అడబాల రమణ వార్డు నాయకులు మామిడి బాబు, సనిశెట్టి లీలాభన్నారాయణ, గంగా పవన్, పెదమల్లు రమేష్, మెంటా సురేష్, పసుమర్తి మాదవ, పెనుగొండ వెంకటేశ్వరరావు, మద్దా చంద్రకళ, కర్రా జయసరిత, పెదపాటి పెద్దిరాజు, ఖండవల్లివాసు, కావలి శ్రీనివాసు, కోరాడ శ్రీనివాసు, జోగి వెంకటేశ్వర్లు, పాలపర్తి కృపానాథ్ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ విజయానికి కృషి చేయాలి

పెనుగొండ: పెనుగొండ మండలం తామరాడ, ములపర్రుల్లో మాజీ మంత్రి వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు శుక్రవారం ఎన్నికల శంఖారావంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మంచి జరిగిన ప్రతీ కుటుంబం వైఎస్సార్ సీపీ విజయానికి కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్కరి ఓటు ఫ్యాన్ గుర్తుకే వేయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీలు, పోదూరి గోవర్ధన, కర్ర గౌరీ సుభాషిణి, ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వర రావు, రాష్ట్ర ఉమెన్స్ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ బొక్కా అరుణ, సర్పంచ్ మాకినీడి కోట సత్యనారాయణ, ఏఎంసీ డైరెక్టర్ కుసుమే రాంబాబు, గ్రామ అధ్యక్షుడు మామిడిశెట్టి రాంబాబు, మొద్దూరి శ్రీనివాస్, కానూరి శ్రీనివాస్, చిట్టూడి ఆదినారాయణ, యాండ్ర శ్రీనివాస్, గుబ్బల రమేష్, యాదాల రామకష్ణ, ఊలి నరేష్, నేలపూడి శ్రీనివాస్, యాదాల కిషోర్, పడాల సుబ్బారావు, కొమ్ముల నాగేంద్ర, కానూరి రాంబాబు, పెనుగొండ మండల కో ఆప్షన్ సభ్యుడు రిజ్వానా షరీఫ్ ,బీసీ సెల్ అధ్యక్షుడు కాసాని శ్రీను,ఎస్సీ సెల్ అధ్యక్షుడు పలివెల శ్రీను పాల్గొన్నారు.


పెనుగొండ: తామరాడలో గీత కార్మికుడుతో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు మాటామంతి


పాలకొల్లుసెంట్రల్: ప్రచారంలో భాగంగా ఓ కిరాణా వ్యాపారిని ఓటు అభ్యర్థిస్తున్న గోపి కుటుంబ సభ్యులు


మొగల్తూరు: కొత్తోటలో మహిళను ఓటు అభ్యర్థిస్తున్న ప్రసాదరాజు తనయుడు శ్రీ కృష్ణంరాజు


యలమంచిలి : కాజ తూర్పు గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)

నక్కావారిపాలెంలో ఆరోగ్య సురక్ష శిబిరం


ఆరోగ్య సురక్ష శిబిరంలో రికార్డులు పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ ప్రసాద్


మొగల్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణి రిపోర్టులను పరిశీలిస్తున్న డాక్టర్ దినేష్

మొగల్తూరు: మొగల్తూరు 2 సచివాలయ పరిధిలోని నక్కావారిపాలెంలో శుక్రవారం ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమంలో భాగంగా సుమారు 210 మంది రోగులను పరిశీలించి ముందులు అందజేశారు. ఈ శిబిరానికి హాజరైన డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రసాద్ రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. డాక్టర్ లక్ష్మీ పార్వతి, మొగల్తూరు ఆసుపత్రి సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

గర్భిణులకు ఆరోగ్య పరీక్షలు

మొగల్తూరు: గర్భిణులు ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందించే వైద్య సేవలను వినియోగించుకోవాలని డాక్టర్ దినేష్ సూచించారు. పీఎం సురక్ష మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మొగల్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో సుమారు 72 మంది గర్భిణులను పరీక్షించి వారికి చెందిన మెడికల్ రిపోర్టులను పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ దినేష్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో సుశిక్షితులైన డాక్టర్లు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. ఈ సందర్భంగా మగ్గురు గర్భిణులను హైరిస్క్‌గా గుర్తించి నరసాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డాక్టర్ లక్ష్మీ పార్వతి, సిబ్బంది వై విజయలక్ష్మి, ఏఎన్‌ఎమ్‌లు పాల్గొన్నారు.


పోలింగ్ ఆఫీసర్లకు శిక్షణ తరగతులు


ఎన్నికల పీవో, ఏపీవోలకు అవగాహన కల్పిస్తున్న ఆర్వో నారాయణరెడ్డి

పాలకొల్లు సెంట్రల్: రాష్ట్రంలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో పోలింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్లుగా విధులు నిర్వహించనున్న సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని పాలకొల్లు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ (ఆర్వో) బీఎస్ నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక బీఆర్ఎంవీ మునిసిపల్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్లకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్వో నారాయణరెడ్డి మాట్లాడుతూ ఈ శిక్షణ తరగతుల్లో మొత్తం 492 మంది పీఓ, ఏపీవోలు పాల్గొన్నారని తెలిపారు. ఈ నెల 10న 246 మందికి శిక్షణ ఇవ్వగా మిగిలిన సభ్యులకు శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ తరగతుల్లో అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనర్స్ (ఏఎల్‌ఎంటీ)లు 10 మంది పాల్గొన్నారన్నారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకూ ఈ శిక్షణ తరగతులు నిర్వహించినట్లు తెలిపారు. తహసీల్దార్ పి మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

డీసీసీబీ మేనేజర్‌గా నర్సిరెడ్డి బాధ్యతల స్వీకరణ

యలమంచిలి: స్థానిక జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డీసీసీబీ) మేనేజర్‌గా వెలగల నర్సిరెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన తాడేపల్లిగూడెం డీసీసీబీ బ్రాంచిలో రికవరీ ఆఫీసర్‌గా పనిచేస్తూ పదోన్నతిపై యలమంచిలి వచ్చారు. ఇంతవరకు ఇక్కడ మేనేజర్‌గా పని చేసిన అడపా రోజా బదలీపై నరసాపురం వెళ్లారు. ఈ సందర్భంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ సాధ్యమైనంత త్వరగా రైతులకు రుణాలు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని చెప్పారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నర్సిరెడ్డిని మేడపాడు సొసైటీ అధ్యక్షుడు గుర్రాల వెంకట్రావు కలసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ భవాని, సూపర్‌వైజర్ కటికిరెడ్డి సింధూర, మేడపాడు సొసైటీ సీఈఓ బైనపాలెం శ్రీనివాస్ ఉన్నారు.


యలమంచిలి డీసీసీబీ మేనేజర్ వెలగల నర్సిరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న గుర్రాల వెంకట్రావు

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నరసాపురం రూరల్: నరసాపురం మండలంలోని పలు గ్రామాల్లో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఈఈ బళ్ల సురేష్‌కుమార్ తెలిపారు. రుస్తుంబాద సబ్ స్టేషన్ పరిధిలోని విద్యుత్ సరఫరా లైన్ల వెంబడి చెట్ల కొమ్మల తొలగింపు నిమిత్తం మండలంలోని వైఎస్‌పాలెం, మండావారిపేట, మంగళగుంటపాలెం, కొప్పర్రు, లక్ష్మణేశ్వరం, సారవ, రాజులలంక గ్రామాల్లో ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఈఈ బళ్ల సురేష్‌కుమార్ తెలిపారు.

లిక్విడ్ క్లోరినేషన్ చేయాలి

పెనుమంట్ర: తాగునీటిని క్లోరినేషన్ చేయడానికి అధిక శాతం లిక్విడ్ క్లోరినేషన్‌నే వినియోగించాలని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ టి. శ్రీనివాస్ ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు సూచించారు. శుక్రవారం పెనుమంట్ర గ్రామ పంచాయతీలో 18 గ్రామాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. పెనుమంట్రలో మైక్రో ఫిల్టర్ల ఏర్పాటుకు, వనంపల్లిలో ట్యాంకు పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలన్నారు. మల్లిపూడి తూర్పు రామాలయం వద్ద పైపు లైన్ల సమస్యను పరిష్కరించాలని నెలమూరులో గ్రామస్తులకు పైపుల ద్వారా ఫిల్టర్ వాటర్ అందించేందుకు చర్యలు తీసుకోవాలని పాలమూరులో చెల్నాడ చెర్వు, నాగలిదిబ్బ, పైపులైన్‌లో వాల్స్‌ను మార్పు చేయాలని ఆయా గ్రామ ఇంజనీరింగ్ అసిస్టెంట్లను ఆదేశించారు. పెనుమంట్ర ఏఈ సూర్యనారాయణరాజు, గ్రామ కార్యదర్శి వెంకటేశ్వరరావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.


పెనుమంట్రలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో మాట్లాడుతున్న ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ

వైఎస్సార్ సీపీ ఎన్నికల కార్యాలయం ప్రారంభం

భీమవరం (ప్రకాశంచౌక్): భీమవరం రెండో పట్టణంలో వైఎస్సార్ సీపీ ఎన్నికల కార్యాలయాన్ని రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి వాసు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో భీమవరం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న గ్రంధి శ్రీనివాస్‌ను, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గూడూరి ఉమాబాలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. నర్సాపురం ఎంపీ అభ్యర్థిని గూడూరి ఉమాబాల మాట్లాడుతూ భీమవరం రెండో పట్టణంలో ఎన్నికల కార్యాలయం ప్రారంభించడం సంతోషకరమని, ఎమ్మెల్యేగా గ్రంధి శ్రీనివాస్‌ను, ఎంపీగా తనను గెలిపించడానికి ఈ ప్రాంత ప్రజలు సిద్ధంగా ఉన్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మేడిది జాన్సన్, ఏఎస్ రాజు, అభిరుచి రఘు, గోకరాజు రామం, గాదిరాజు సుబ్బరాజు, కోటిపల్లి బాబు, పేరిచర్ల విజయ నసింహరాజు, తోట భోగయ్య, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ కుటుంబ సభ్యులు బాలాజీ, చల్లారావు, సునీల్ రవితేజ, సాగర్ తో పాటుగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్నతోనే వెనుకబడిన, అట్టడుగు వర్గాల అభివృద్ధి

ఆకివీడు: వెనుకబడిన, అట్టడుగు, పేద వర్గాల ప్రజల అభివృద్ధే లక్ష్యంగా గత 58 ఏళ్లుగా సంక్షేమ పథకాల్ని అందజేసిన ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డికి మరో అవకాశం కల్పించి పేదల అభివృద్ధికి తోడ్పడాలని జెడ్పీటీసీ వేగేశ్న వెంకట్రాజు(యండగండి శ్రీను) విజ్ఞప్తి చేశారు. మండలంలోని దుంపగడప శివారు పల్లెపాలెంలో శుక్రవారం ఇంటింటి ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయ మాట్లాడుతూ మత్స్యకారుల అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకున్నారని తెలిపారు. చేపల వేట విశ్రాంతి సమయంలో వారి అవసరాల్ని తీర్చుతున్నారని చెప్పారు. ప్రభుత్వ పథకాలు కుల, మత, వర్గ, పార్టీ భేదాలు లేకుండా అందజేస్తున్నారని చెప్పారు. అమ్మ ఒడి పథకంతో మత్స్యకారుల పిల్లలు స్కూళ్లకు వెళ్లి చదువుతున్నారని చెప్పారు. కార్యక్రమంలో త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళీ, పట్టణ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు అంబటి రమేష్, స్థానిక నాయకులు అల్లూరి సంజయ్, కోయ అయ్యన్న, కురెళ్ళ పాలు, కవిటం సుబ్రహ్మణ్యం, రామకృష్ణ, తవిటినాయుడు, రామిశెట్టి సూరిబాబు, దాసరి వెంకటేష్, తమ్ము అంజిబాబు, ప్రభుదాసు, మద్దా సుధాకర్, వాటాల నాగరాజు, వెంకటేశ్వరరావు, గాడి అర్జున్‌రావు, కొలాలటి ధనపేతురు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

అమ్మవారికి పట్టు వస్త్రాల సమర్పణ


ముఖదారమ్మకు పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న భక్తులు

పాలకొల్లు సెంట్రల్: ఉగాది పర్వదినం సందర్భంగా స్థానిక అచ్చుగట్లపాలెం చిత్రావిచెరువు గట్టున నిర్వహించే ముఖదారమ్మ జాతర మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం అమ్మవారికి భక్తులు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు కుంపట్ల చిన్నరాజా, దీప్తి దంపతుల ఆధ్వర్యంలో మహిళల కోలాటం, భజనలతో, సన్నాయి వాయిద్యాలతో మల్లె పందిరిలో పట్టు వస్త్రాలను ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారికి సమర్పించారు. అనంతరం ఆలయంలో అమ్మవారికి పంచహారతులు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

వేడుకగా వీరభద్ర స్వామి ఆలయానికి శంకుస్థాపన


సిద్ధాంతంలో వీరభద్ర స్వామి ఆలయం శంకుస్థాపన పూజలు

పెనుగొండ: సిద్ధాంతంలో మావుళ్లమ్మవారి గుడి వద్ద భద్రకాళి సమేత వీరభద్ర స్వామి నూతన ఆలయం శంకుస్థాపన కార్యక్రమం శుక్రవారం ఆచంట వారి వీధి శ్రీకృష్ణదేవరాయ తెలగ కాపు సంఘం ఆధ్వర్యంలో వేడుకగా నిర్వహించారు. పురాతనమైన వీరభద్ర స్వామి ఆలయం శిథిలావస్థకు చేరుకోవడంతో నూతన ఆలయ పునర్నిర్మాణం చేపట్టారు. ఆచంట రాము, శ్రీమతి నాగమణి దంపతులతో పూజ్యం దుర్గ సత్యనారాయణ మూర్తి బ్రహ్మత్వంతో పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

నూకాలమ్మవారికి వెండిచీరకు విరాళం


అమ్మవారి వెండి చీర తయారీకి విరాళం అందజేస్తున్న దాతలు

భీమవరం (ప్రకాశంచౌక్): భీమవరం 33వ వార్డులో నూకాలమ్మ అమ్మవారికి వెండి చీర తయారు చేయుటకు భీమవరం పట్టణం 33వ వార్డు, సిరియాల వారి వీధికి చెందిన జమ్ము తాతరావుగారు(తాతయ్య) శుక్రవారం 122 గ్రాములు(నూట ఇరవై రెండు గ్రాములు)వెండిని ఆలయ కమిటీకి విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహా సభ్యులు రౌతు అప్పారావు, మెట్టా మురళీ కృష్ణ, కోశాదికారి తాళ్ళపూడి పరమేశ్వరరావు, కార్యదర్శి రౌతు హరిబాబు పాల్గొన్నారు.

14 నుంచి దుంపగడప రైల్వే గేటు మూసివేత


స్థానిక దుంపగడప రైల్వే గేటు

ఆకివీడు: ప్రతి రోజూ వందలాది వాహనాల రాకపోకలతో కిటకిటలాడుతున్న దుంపగడప రైల్వే గేటును ఈ నెల 14వ తేదీ నుంచి 16వ తేదీ వరకూ మూసివేస్తున్నట్లు రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజనీర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్రాంచి రైల్వే లైన్ ఆధునీకీకరణ అనంతరం పురాతన రైల్వే ట్రాక్‌లను తొలగించే పనుల్లో భాగంగా రైల్వే గేటును మూసివేస్తున్నట్లు చెప్పారు. గత నాలుగు రోజులుగా సిద్ధాపురం రైల్వే గేటును మూసివేసి పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. కొత్త ట్రాక్ నిర్మాణంతో గూడ్స్ వ్యాగన్ల రైళ్ల రాకపోకలు పెరిగే అవకాశం ఉంది.

చలివేంద్రం ఏర్పాటు

కాళ్ల: వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకే దాట్ల శ్రీదేవి మెమోరియల్ ట్రస్టు ద్వారా చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని పలువురు వ్యక్తులు కొనియాడారు. కాళ్లకూరులో మజ్జిగ చలివేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా దాట్ల శ్రీదేవి మెమోరియల్ ట్రస్టు అధినేత డాక్టర్ దాట్ల వెంకట రామరాజు మాట్లాడుతూ ఎండలు విపరీతంగా ఉన్న కారణంగా వేసవి కాలం పూర్తయ్యే వరకూ మజ్జిగ చలివేంద్రాన్ని అందిస్తున్నట్లు అయన తెలిపారు. ఏటా ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేగేశ్న వెంకట గోపాలకృష్ణంరాజు, గాదిరాజు వెంకట సుబ్బారాజు ,అడ్డాల నాగరాజు, సంబూరి దుర్గరాజు, ముదునూరి సూర్యనారాయణరాజు, మంతెన శ్రీ వెంకటరాజు, వేగేశ్న రామకృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో పీఓ, ఏపీవోలు కీలకం

పెనుగొండ: ఎన్నికల్లో అసెంబ్లీ నియోజకవర్గ పీఓ, ఏపీఓలు నిర్వహించే పాత్ర అత్యంత కీలకమని ఆచంట నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, పర్యాటక శాఖ రీజనల్ డైరక్టరు వి స్వామినాయుడు అన్నారు. శుక్రవారం ఆచంటలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎన్నికల్లో వినియోగించే ఈవీఎం, ఇతర అనుబంధ పోలింగ్ యూనిట్ల పనితీరు, పంపిణీ, పోలింగ్ అనంతరం కేంద్రం నిర్వహించాల్సిన బాధ్యతలను వివరించారు.

నేడు శివాలయంలో నవగ్రహ విగ్రహాల ప్రతిష్ఠ

పోడూరు: వేడంగిలోని ఉమా రామలింగేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో శనివారం ఉదయం 8.34 గంటలకు నవగ్రహ విగ్రహాల ప్రతిష్ఠాపన చేయనున్నట్లు హిందూ ధర్మ పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు ఇనుకొండ రంగారావు తెలిపారు. భక్తులంతా పాల్గొనాలని అధ్యక్ష, కార్యదర్శులు రంగరావు, కొండేటి సుభాష్‌చంద్రబోస్, కోశాధికారి బొలిశెట్టి విశ్వేశ్వరరావు కోరారు.

రాజ్యాంగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేయాలి

భీమవరం: భారత రాజ్యాంగ విశిష్టత విద్యార్థులకు సైతం తెలియచేజేయాలనే లక్ష్యంతో ఏపీ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా స్కూల్స్, కళాశాలలస్థాయిల్లో భారత రాజ్యాంగ విశిష్టత అంశంపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించినట్లు అసోసియేషన్ అధ్యక్షుడు ఎ. వీరయ్య చెప్పారు. శుక్రవారం పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు ఆయన అందజేశారు.